షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక




సంపుటి : 1 సంచిక : 241 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శుక్రవారం 30 ఆగస్టు 2024 పేజీలు 8 : వెల 3/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 240 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Wednesday 31 july 2024 PAGES : 8 PRICE : 3/-

- సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై స్పందించిన అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్ట్
- రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న వ్యక్తి ఇలాంటి ప్రకటనలు చేయాలా?
- రాజకీయ నాయకులు, న్యాయవ్యవస్థ మధ్య పరస్పర గౌరవం ఉండాలి
- రాజకీయ కారణాలతో మేము ఆదేశాలు జారీ చేశామని ఏ వ్యక్తైనా ఎలా చెప్పగలరు?
- 2015 నాటి ఓటుకు నోటు కేసును మధ్యప్రదేశ్‌కు బదిలీ చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా న్యాయమూర్తుల వ్యాఖ్యలు

## సీఎం రేవంత్ రెడ్డికి
# సుప్రీం షాక్



న్యూఢిల్లీ

ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కే కవితకు బెయిల్ వచ్చిన విషయం తెలిసిందే. అయితే మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, కేంద్రంలోని అధికార బీజేపీ మధ్య డీల్ కుదరడంతోనే బెయిల్ వచ్చిందంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్ట్ స్పందించింది. వ్యక్తులు, రాజకీయ పార్టీల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని నిందితులకు తాము బెయిల్ ఇస్తామా అని ప్రశ్నించింది. 2015 నాటి ఓటుకు నోటు కేసును మధ్యప్రదేశ్‌కు బదిలీ చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా న్యాయమూర్తులు జస్టిస్ బైఆర్ గవాయ్, పీకే మిశ్రా, కేవీ విశ్వనాథన్‌లతో - మిగతా3లో



## ఒవైసీ ఆస్తులను కూల్చేందుకు
# ధైర్యం చాలడం లేదా?

- బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి చురక
- హైడ్రా కమిషనర్ రంగనాథ్ తీరును తప్పుబట్టిన బీజేపీ నేత
- ప్రమోషన్ కోసం పని చేస్తున్నారా? అని ఎద్దేవా
- ఒవైసీ కాలేజీలకు అడ్డొచ్చిన విద్యార్థులు పల్లా కాలేజీకి రావడం లేదా? అని నిలదీత

హైదరాబాద్

హైదరాబాద్ నగరంలో హైడ్రా పని చేస్తున్న తీరుపై బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓల్డ్ సిటీలో నిర్మాణాలను ఎందుకు కూల్చడం లేదని ప్రశ్నించారు. గురువారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... హైడ్రా కమిషనర్ రంగానాథ్ తీరును తప్పుబట్టారు. ఆయన ప్రమోషన్ కోసం పని చేస్తున్నారా? లేక ఓ అజెండాతో పని చేస్తున్నారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. - మిగతా3లో

## హైడ్రా పేరు చెప్పి...
# బెదిరిస్తున్నారు

- హైడ్రా పేరుతో వసూళ్లకు పాల్పడితే చర్యలు తప్పవు: సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరిక
- కొంతమంది అధికారులు హైడ్రా పేరుతో బెదిరిస్తున్నట్లుగా ఫిర్యాదులు వచ్చాయన్న సీఎం
- గతంలో ఇచ్చిన నోటీసులను అడ్డం పెట్టుకొని బెదిరిస్తున్నట్లు తెలిసిందని వ్యాఖ్య
- వసూళ్లకు పాల్పడేవారిపై దృష్టి సారించాలని విజిలెన్స్‌కు సీఎం ఆదేశాలు



హైదరాబాద్

హైడ్రా పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న అధికారులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గట్టి వార్నింగ్ ఇచ్చారు. గురువారం ఆయన మాట్లాడుతూ... హైడ్రా పేరుతో కొంతమంది అధికారులు సామాన్యులను బెదిరింపులకు గురి చేస్తున్నట్లుగా ఫిర్యాదులు అందాయన్నారు. మున్సిపల్, రెవెన్యూ అధికారులు డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లుగా తన దృష్టికి వచ్చిందన్నారు. గతంలో ఇచ్చిన నోటీసులను అడ్డం పెట్టుకొని బెదిరిస్తున్నట్లుగా తెలిసిందన్నారు. అలాంటి వారిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అమాయకులను భయపెట్టి డబ్బులు వసూలు చేస్తే ఊరుకునేది లేదన్నారు. హైడ్రా పేరుతో వసూళ్లకు పాల్పడే వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఏసీబీ, విజిలెన్స్‌కు ఆదేశాలు జారీ చేశారు. చెరువుల ఆక్రమణల తొలగింపు, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ నిమిత్తం గత - మిగతా3లో

## ఓటుకు నోటు కేసులో
# కీలక పరిణామం

### జగదీశ్ రెడ్డి పిటిషన్‌ను తోసిపుచ్చిన సుప్రీంకోర్టు

- కేసు ట్రయల్‌పై అనుమానాలు వ్యక్తం చేసిన జగదీశ్ రెడ్డి
- అపోహలతో విచారణను బదిలీ చేయలేమన్న సుప్రీంకోర్టు
- అనుమానాల నివృత్తికి స్వతంత్ర ప్రాసిక్యూటర్‌ను నియమిస్తున్నట్లు వెల్లడి



ఢిల్లీ

ఓటుకు నోటు కేసుపై దాఖలైన పిటిషన్‌ను సుప్రీం కోర్టు తోసిపుచ్చింది. ఈ కేసు ట్రయల్‌ను వేరే రాష్ట్రానికి బదిలీ చేయాలంటూ మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత జగదీశ్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. అయితే విచారణకు స్పెషల్ ప్రాసిక్యూటర్‌ను నియమిస్తున్నట్లు తెలిపింది. ఓటుకు నోటు కేసుపై దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ ముగిసింది. ఈ కేసు ట్రయల్‌ని భోపాల్‌కి బదిలీ చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. జగదీష్ రెడ్డి దాఖలు చేసిన బదిలీ పిటిషన్‌పై జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు త్రిసభ్య ధర్మాసనం విచారణను ముగించింది. - మిగతా3లో



## ప్రపంచాన్ని వణికిస్తున్న
# ఎంపాక్స్!

- అక్కడ 610 మందిని బలిగొన్న వైరస్..
- ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచన
- ఎంపాక్స్ ముప్పు నేపథ్యంలో భారత్ అప్రమత్తం
- ఎంపాక్స్ కేసులను గుర్తించేందుకు, సరైన చికిత్స అందించేందుకు ఆరోగ్య నిపుణులకు కేంద్రం శిక్షణ

## రాహుల్ గాంధీని కూడా
# రేవంత్ రెడ్డి మోసం చేశారు

- రేవంత్ రెడ్డి చేసేది చిట్ చాట్ కాదు... "చీట్" చాట్ అని ఎద్దేవా
- రాహుల్ గాంధీ రాష్ట్రానికి వస్తే రుణమాఫీపై నిలదీస్తామన్న హరీశ్ రావు
- కొండారెడ్డిపల్లి వెళ్లి రుణమాఫీపై అడుగుదామా? అని సవాల్

హైదరాబాద్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులతో పాటు వారి పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని కూడా మోసం చేశారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి చేసేది చిట్ చాట్ కాదని... "చీట్" చాట్ అని ఎద్దేవా చేశారు. లేనివి ఉన్నట్లుగా చెప్పి మోసం చేయడం ఆయనకు అలవాటే అన్నారు. రాహుల్ గాంధీ రాష్ట్రానికి వస్తే రుణమాఫీపై నిలదీస్తామన్నారు. రుణమాఫీ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి ఎంత తక్కువగా మాట్లాడితే అంత మంచిదని హితవు పలికారు. కొండారెడ్డిపల్లి, సిద్దిపేటకు వెళ్లి రుణమాఫీపై రైతులను అడుగుదామా? అని సవాల్ చేశారు. రుణమాఫీ కాలేదని ప్రతిరోజూ మీ మంత్రులే చెబుతున్నారన్నారు. ఆగస్ట్ 15 లోగా రైతులందరికీ రుణమాఫీ చేయాలన్నది తన సవాల్ అని, అలా చేశారా? అని ప్రశ్నించారు. రుణమాఫీపై తన సవాల్ ఏమైందో రైతులే - మిగతా3లో



# చెరువులు కుంటలు ధ్వంసం తోనే

# రోడ్డున పడ్డ మత్స్యకార కుటుంబాలు



**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి ఆగస్టు 29:** చెరువులు కుంటలను ధ్వంసం చేయడంతోనే మత్స్యకారుల కుటుంబాలు రోడ్డున పడ్డాయని బిఆర్ఎస్ హయంలోనే మత్స్యకారులకు ఎక్కువగా నష్టం జరిగిందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ఫిషర్ మెన్ ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ అన్నారు. చెరువులు కుంటలు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడంతో లక్షలాదిమంది మత్స్యకారులు ఉపాధిని కోల్పోయారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సలహాదారుడు వేము నరేందర్ రెడ్డి తో భేటీ అనంతరం ఆయన మాట్లాడుతూ కేవలం హైదరాబాద్ మహా నగరమే కాకుండా రాష్ట్రంలోని ఏ గ్రామానికి వెళ్లిన చెరువులు కుంటలు కబ్జాలకు గురి అయ్యాయని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హైడ్రా పనితీరు భేష్ గా ఉందని అన్నారు. ముఖ్యమంత్రి రేవత్ రెడ్డి సహోసోపేతమైన నిర్ణయంతో చెరువులు కుంటలను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకుంటూనే పర్యావరణం పరిరక్షణకు దోహదం చేస్తుందని అన్నారు. బిఆర్ఎస్ హయంలో కేవలం రంగారెడ్డి జిల్లాలోనే 2016 సంవత్సరానికి 426 అక్రమ లేఔట్లను 10,907 నివాస భవనాలు, 1363 వాణిజ్య భవనాలు 190 పారిశ్రామిక భవనాలు అక్రమంగా నిర్మించారు. వీటి అన్నింటినీ అప్పటి ప్రభుత్వ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు బిఆర్ఎస్ పెద్దల అండదండలతో నిర్మించారని అన్నారు. దీనిపై వేము నరేందర్ రెడ్డి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తానని చెప్పారన్నారు .

వీరిని కలిసి వారిలో టిపిసిసి రాష్ట్ర ఫిషర్ మేన్ ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి కాంగ్రెస్ పార్టీ మల్లాపూర్ మండల అధ్యక్షులు కోమ్ముల చిన్నారెడ్డి మాజీ వేములవాడ దేవస్థానం డైరెక్టర్ కూన గోవర్ధన్ తదితరులు ఉన్నారు.

# చెంగిచెర్ల విద్యా జ్యోతి

# స్కూల్ ఆవరణంలో అక్రమ షటర్ ల నిర్మాణం





**షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి ఆగస్టు 30:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చెంగిచెర్ల 1వ, డివిజన్ విద్యా జ్యోతి స్కూల్ ఆవరణంలో అక్రమంగా నిర్మిస్తున్న షట్టర్ లను నిలిపివేయాలని సిపిఐ పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు .

ఈ సందర్భంగా రచ్చ కిషన్ మాట్లాడుతూ చెంగిచెర్ల 1వ, డివిజన్ పరిధిలో ఉన్న విద్యా జ్యోతి ఉన్నత పాఠశాలలో అక్రమంగా దుకాణాల సముదాయం నిర్మిస్తున్నారని చెంగిచెర్ల ప్రధాన రహదారిలో విద్యా జ్యోతి ఉన్నత పాఠశాల ఉంది. ప్రధాన రహదారి మాస్టర్ ప్లాన్ లో 100 అడుగులు ఉంది. గతంలో సదరు స్థలం యజమాని భవనం అనుమతులు తీసుకున్నప్పుడు 100 అడుగుల మినహాయించి అనుమతులు తీసుకున్నారు. ఇటీవల కాలంలో ఓ ప్లానర్ ద్వారా ప్రధాన రహదారి కేవలం 60 అడుగులు మాత్రమే ఉందని నిర్మాణం కోసం అనుమతులు తీసుకున్నారు. దీనిని ఆసరాగా తీసుకొని స్థల యజమాని స్కూల్ మెయిన్ రోడ్డుకు ఆనుకొని 11 దుకాణాల సముదాయం నిర్మిస్తున్నారు. దీంతో స్కూల్ వాతావరణం దెబ్బ తింటూ విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా స్కూల్ కు రెండు గేట్లు ఉన్నాయి. ఒకటి లోపలికి పోవడానికి మరొక గేటు బయటకు రావడానికి ప్రస్తుతం నిర్మిస్తున్న దుకాణాల వలన ఒక గేటు మాత్రమే మిగిలి ఉంది. దీనితో ద్విచక్ర వాహనాలు స్కూల్ సమయంలో ప్రధాన రహదారిలో ట్రాఫిక్ నిలిచిపోవడంతో పాటు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. కావున మున్సిపల్ అధికారులు ఇచ్చిన తప్పుడు అనుమతులను రద్దుచేసి షటర్ల నిర్మాణం జరగకుండా చూడాలని కోరారు పనులు నిలుపుదల చేయని యెడల పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల మహిళా సమాఖ్య కార్యదర్శి సిహెచ్ మాధవి, బి కే ఎం యు కార్యదర్శి %ౘ% అధ్యక్షులు కే మహాలక్ష్మి భూతం ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంబటి పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో సీజనల్ జ్వరాల సర్వే



**షణ్ముఖ వెలుగు మహాదేవ్ పూర్ ప్రతినిధి ఆగస్టు 29:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవ్ పూర్ మండలం అంబటి పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాలలో వర్షాకాలం లో వచ్చే జ్వరాల దృష్ట్యా ప్రతి గ్రామంలో ఇంటింటా సీజనల్ ఫీవర్ సర్వే నిర్వహించారు ఇందులో భాగంగా ప్రతి ఆశా ప్రతి రోజు 25 ఇండ్లను సర్వే చేసి ఆ ఇంట్లో ఉంటున్న కుటుంబ సభ్యులను సర్వే చేసి వర్షాకాల సీజన్ లో సంభవించే జ్వరము దగ్గు జలుబు డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా ఫైలేరియా లాంటి వ్యాధులతో ఆ ఇంట్లో బాధపడుతున్నారా అని సర్వే నిర్వహించారు అదే విధంగా వారికి వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పిస్తూ ఇంటి పరిసరాల్లో పడేసిన కొబ్బరి బోండాలు కాళీ సీసాలు ఖాళీ డబ్బాలు ఉండకుండా చూసుకోవాలని అవి ఖాళీగా ఉన్నట్లయితే వర్షాకాలంలో కురుస్తున్న వర్షాలకు పడేసిన వృథ డబ్బాలలో నీళ్లు నిలిచి దోమ గుడ్లు పెట్టి లార్వా గా మారి మళ్లీ దోమ దశగా ఎదుగుతుంది, అదేవిధంగా నిత్యం వాడే గోళాలు సంపులు కుండలు నీటి డ్రమ్ములు తదితర నీటి పాత్రలను వారంలో రెండు సార్లు కడిగి ఆరబెట్టి నీళ్లు నింపుకొని వాడుకోవాలని సూచించారు అదే విధంగా గ్రామాలలో వైద్య ఆరోగ్య సిబ్బంది చేపట్టిన ఫీవర్ సర్వేలో భాగంగా డ్రై డే కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది శానిటేషన్ సిబ్బంది ఎండి మాశుక్ అలీ హెల్త్ సూపర్వైజర్ ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

# క్రీడలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి

**...ప్రిన్సిపాల్ జయ భార్గవి**




**షణ్ముఖ వెలుగు ప్రతినిధి ఆగస్టు 29:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు జేఎంజే పాఠశాలలో గిడుగు వెంకట రాంమూర్తి భారత హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతి తెలుగు భాషా దినోత్సవం జాతీయ క్రీడా దినోత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. తెలుగు భాషా గొప్పతనాన్ని ప్రసంగం సాంస్కృతిక రూపంలో చిన్నారులు ప్రదర్శించిన కార్యక్రమం ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా జేఎంజె ప్రిన్సిపాల్ జయ భార్గవి మాట్లాడుతూ క్రీడల యొక్క గొప్పతనాన్ని వర్ణిస్తూ క్రీడలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని దీనికోసం ప్రతిదినం వ్యాయామం తప్పనిసరి అని తెలిపారు. తెలుగు భాషా గొప్పతనాన్ని చాటిచెప్పారు. తెలుగు కవితలు పాటలు నాట్యాలు ప్రదర్శించిన విద్యార్థులను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు ఆలేరు పట్టణ నూతన

# పద్మశాలి సంఘం ప్రమాణ స్వీకారం



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి ఆగస్టు 29:** ఆలేరు లోని కమలమ్మ జనార్ధన్ గార్డెన్ లో జరగనున్న ఆలేరు పట్టణ నూతన పద్మశాలి సంఘం ప్రమాణ స్వీకారోత్సవానికి పద్మశాలీయులంతా తరలిరావాలని ఆ సంఘం పట్టణ అధ్యక్షుడు పాశికంటి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి చిక్క శ్రవణ్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇట్టి కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షుడు వల్లకాటి రాజ్ కుమార్ రాపోలు వీర మోహన్ పద్మశ్రీ చింతకింది మల్లేశం తిరందాసు ధనుంజయ తదితర ప్రముఖులు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో బింగి నరసింహులు బేతి రాములు ఆడెపు బాలస్వామి కందగట్ల నరేందర్ ఎలగందుల సురేష్ గుజ్జ అశోక్ బేతి శ్రీనివాస్ చిట్టిమిల్ల వెంకటేశం చింతకింది సిద్ధులు రేగోటి వెంకటేశం మెరుగు కృష్ణ మంగళపల్లి వెంకటేష్ దూడం లక్ష్మీనారాయణ మెరుగు శ్రీధర్ పాసికంటి శ్రీనివాస్ గిరి ఆడెపు రాములు బేతి బాలరాజు కటకం మల్లేష్ చింతకింది మార్కండేయ ఆడెపు పురుషోత్తం దూఇడం మధు భోగ శివ కటకం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగు భాష దినోత్సవ వేడుకలు





**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి ఆగష్టు 29:** కోరుట్ల నియోజకవర్గ మల్లాపూర్ మండలంలోని మొగిలిపేట గ్రామ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా తెలుగు భాష దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలు అ అక్షర రూపంలో కూర్చొని తెలుగు భాష పైన వారికున్న మక్కువను తెలిపారు. అలాగే తెలుగు పద్యాలు పాటలు పొడుపు కథలు గేయాలు పాడించడం వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు వేముల శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బబ్బురి రాజేందర్ స్రవంతి నందిని విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బైకుపై నుండి కిందపడి వ్యక్తి మృతి

**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి ఆగస్టు 29:** బైకు పై నుండి కింద పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని మొగిలిపేట గ్రామంలో బుదవారం రోజున జరిగింది. ఎస్సై కిరణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మెట్ పల్లి మండలం సత్తక్కపల్లి గ్రామానికి చెందిన పోతురి శివరామకృష్ణ (30) తన అక్కను మల్లాపూర్ మండలంలోని దామరాజ్ పల్లి గ్రామంలో దింపి తిరిగి తన గ్రామానికి వెళ్తుండగా బుదవారం రోజున మధ్యాహ్నం 3 గంటల సమయములో తన యొక్క బైక్ పై అతి వేగంగా వెళ్తూ ఎదురుగా వస్తున్న బస్సును తప్పించే క్రమంలో అదుపు తప్పి మొగిలిపేట గ్రామ శివారులో కింద పడిపోయాడు అది గమనించిన స్థానికులు వెంటనే అంబులెన్స్ కు ఫోన్ చేయగా హుటాహుటిన ఆసుపత్రికి తరలించి అక్కడ ట్రీట్మెంట్ అందిస్తుండగా నే మరణించాడు. మృతుడి తండ్రి చందనదిగి పోతురి సత్య నారాయణ ( 60 ) ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు.

## జిల్లా జౌళి శాఖ ఏడీ కమిల్ మహమ్మద్ ను ఘనంగా సన్మానించిన ఆలేరు చేనేతలు



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి ఆగస్టు 29:** యాదాద్రి భువనగిరి జిల్లా జౌళి శాఖ నూతన ఏడి కమిల్ ముహమ్మద్ ను ఆలేరు చేనేత నాయకులు మర్యాదపూర్వకంగా గురువారం కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. చేనేత కళాకారులు ఎదుర్కొంటున్న పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఏడీ కి అందజేశారు. ఈ సందర్భంగా నేతన్నలు మాట్లాడుతూ ఏడీ సానుకూలంగా స్పందించి త్రిఫ్ట్ చేనేత భీమా పట్ల ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని చెప్పడం జరిగిందని తెలిపారు. క్రమం తప్పకుండా డబ్బులు బ్యాంకుల్లో జమ చేసుకోమని చెప్పారని త్రిఫ్ట్ విషయంలో ఎలాంటి సందేహ పడాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారని పేర్కొన్నారు. నేతన్నకు చెందిన పథకాల విషయంలో జౌళి శాఖ నుండి పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని విశ్వాసాన్ని ప్రకటించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశ్రీ చింతకింది మల్లేశం చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు గట్టు రాజు ప్రధాన కార్యదర్శి మెరుగు శ్రీధర్ ఎలగందుల సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

## బొక్కలగుట్ట యుపియస్ పాఠశాల లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**షణ్ముఖ వెలుగు క్యాతనపల్లి మున్సిపాలిటీ ప్రతినిధి ఆగష్టు 29:** మందమర్రి మండలం బొక్కలగుట్ట గ్రామంలోని ఎంపీ యూపీఎస్ పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. సంపత్ అంగన్వాడి టీచర్ శంకరమ్మ లావణ్య తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు శ్రీకృష్ణ గోపికా రాధ వేషధారణలో అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి సంపత్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో మన హిందూ ధర్మం భారతీయ సంస్కృతి యొక్క గొప్పతనం గురించి అవగాహన గౌరవం పెరిగి తద్వారా విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందింపజేస్తాయని తెలియజేశారు.

## నిరుపేద వివాహానికి పుస్తె మట్టెలు అందజేసిన బిఆర్ఎస్ నాయకులు గంగి రాజేందర్ దంపతులు



**షణ్ముఖ వెలుగు టేక్మాల్ ప్రతినిధి ఆగష్టు 29:** నిరుపేద వధువు వివాహానికి మానవతా దృక్పథంతో పుస్తే మట్టెలు పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్న టేక్మాల్ మండలంలోని కాదులూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు గంగి మంజుల రాజేందర్ దంపతులు ఈ సందర్భంగా మంజుల రాజేందర్ దంపతులు మాట్లాడుతూ కాదులూర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం గంగి ఆశమ్మ తన కూతురు వివాహం చేయడానికి ఎంతో ఇబ్బంది పడుతుందని మా దృష్టికి రాగానే ఆ నిరుపేద కుటుంబానికి మా వంతు సహకారం గా నిలవాలని మా కూతురు పూజ వివాహానికి పుస్తె మట్టెలు అందజేయడం జరిగింది. ఎన్ని ఆస్తులు డబ్బులు సంపాదించిన కలగని సంతోషం నిరుపేద కుటుంబాలకు సహాయం చేయడంలో ఎంతో సంతోషం కలుగుతుందన్నారు. కష్టాలలో ఉన్న వారికి మానవత్వంతో మన వంతు సహాయం చేద్దామని పేర్కొన్నారు.

## గ్రామ పంచాయతీకి ఫ్రీజర్ బాక్స్ బహుకరణ



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి ఆగష్టు 29:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూరు మండల పరిధిలోని బొడ్డు గూడెం గ్రామానికి చెందిన చుక్క బాబు చుక్క సందీప్ సొంత గ్రామమైన బొడ్డు గూడెం గ్రామ పంచాయతీకి ఫ్రీజర్ బాక్స్ ను బహుకరించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కొమ్ము సత్యనారాయణ పంపాల నర్సిరెడ్డి చుక్క దేవయ్య నాగేష్ నాయుడు సమ్మెట స్వామి గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## గంగా దేవమ్మకు జలాభిషేకం చేసిన మానాయికుంట గ్రామస్థులు





**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి ఆగష్టు 29:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూరు మండల పరిధిలోని మానాయికుంట గ్రామంలో గురువారం రోజున గ్రామ దేవత గంగ దేవమ్మ కు జలాభిషేకం చేశారు . ప్రస్తుత గుడి శిధిలావస్థకు చేరడంతో నూతన గుడి నిర్మాణం చేపట్టాలని గ్రామస్థులు నిర్ణయించారు. సందర్భంగా గుడిని గ్రామంలోని ప్రతి ఇంటి నుండి ఒకరు చొప్పున బిందెలతోటి శుభ్రం చేసి ప్రజలను పంట పొలాలను దుష్టశక్తుల బారి నుండి కాపాడి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## వీధి లైట్లు వెలుగక చిమ్మ చీకట్లో హుస్నాబాద్ గ్రామ పంచాయితీ



**షణ్ముఖ వెలుగు తిరుమలాయపాలెం ప్రతినిధి ఆగస్టు 29:** తిరుమలాయపాలెం మండలం హుస్నాబాద్ గ్రామంలో వీధిలైట్లు లేక అవస్థలు పడుతున్న ఎస్సీ కాలనీ వాసులు బిఆర్ఎస్ పార్టీ మండల నాయకుడు కొమ్ము వీరబాబు మాట్లాడుతూ పేదల ప్రభుత్వం అయినా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సుమారుగా తొమ్మిది నెలలు అవుతున్నా హస్నాబాద్ గ్రామంలో ఉన్న సమస్యలను పట్టించుకోకుండా ఏమి పట్టనట్టు తిరుగుతున్నారు. హుస్నాబాద్ గ్రామంలో వీధిలైట్లు లేక సైడ్ డ్రైనేజీలో మట్టి తీయక గ్రామ ప్రజలు దోమల తో ఇబ్బంది పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారులు తక్షణమే ఇట్టి సమస్యలను పరిష్కరించాలని లేనియెడల రాబోయే రోజుల్లో దేనికైనా వెనుకాడబోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ వాసులు మాగి లక్ష్మణ్ మాది సంతోష్ మాగి ఉపేందర్ మాగి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు వన భోజనాల కరపత్రం ఆవిష్కరణ



**షణ్ముఖ వెలుగు జమ్మికుంట ప్రతినిధి ఆగస్టు 29:** మున్నూరు కాపులు ఐక్యమత్యంతో పోరాడి తమ హక్కులను సాధించుకోవాలని మున్నూరు కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి పొనగంటి మల్లయ్య మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళన కరపత్రం ఆవిష్కరించారు జమ్మికుంట మున్నూరు కాపులు పార్టీలకతీతంగా ఐకమత్యంతో పోరాడి తమ హక్కులను సాధించుకోవాలని మున్నూరు కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి పొన్నగంటి మల్లయ్య అన్నారు.

గురువారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని దుబ్బ మల్లన్న దేవాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో పొనగంటి మల్లయ్య సింగిల్ విండో అధ్యక్షులు పొన్నగంటి సంపత్ బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి ఆకుల రాజేందర్ మున్నూరు కాపు జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి ఏబూసి శ్రీనివాస్ లు మాట్లాడుతూ కుల పరంగా రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మున్నూరు కాపులు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా వెనుకబడి పోయారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 1 ఆదివారం న మున్సిపల్ పరిధిలోని శ్రీ మల్లికార్జున దేవాలయ ఆవరణంలో మున్నూరు కాపు కుల బాంధవుల ఆత్మీయ సమ్మేళనం వన భోజనాల మహోత్సవం నిర్వహించబడుతుందని జమ్మికుంట ఇల్లంతకుంట

వీణ వంక మండలాల లోని మున్నూరు కాపు కుల బాంధవులు సకుటుంబ సమేతంగా వనభోజనాలకు హాజరు కావాలని పిలుపునిచ్చారు. మల్లన్న పట్నాలు వేయడం ఆటలు పాటలు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాజీ మంత్రి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్ పుట్ట మధు సత్యనారాయణ, కరీంనగర్ డిప్యూటీ మేయర్ చల్లా స్వరూప హరి శంకర్ లు కూడా హాజరు అవుతున్నారు అని అన్నారు ఈ కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త ఆకుల రాజయ్య కౌన్సిలర్ పొనగంటి రాము మున్నూరు కాపు నాయకులు పుప్పాల రాజా రామ్ తోట లక్ష్మణ్ పొనగంటి రవికుమార్ చేరాలు పుప్పాల రఘు శ్రీధర్ పొనగంటి ప్రభాకర్ పొనగంటి రవీందర్ పొనగంటి విష్ణు తదితరులు ఉన్నారు.

## టేక్మాల్ లో 2కే రన్ లో గెలిచిన విజేతలకు బహుమతులు అందజేసిన టియుడబ్ల్యూజే ప్రెస్ క్లబ్







**షణ్ముఖ వెలుగు టేక్మాల్ ప్రతినిధి ఆగష్టు 29:** జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రమైన టేక్మాల్ లో గురువారం 2కే రన్ నిర్వహించారు.

యువకులు విద్యార్థులు పలువురు నాయకులు 2కే రన్ లో పాల్గొన్నారు. టేక్మాల్ చౌరస్తా నుంచి ఉన్నత పాఠశాల వరకు 2కే రన్ కొనసాగింది. టేక్మాల్ మండల పీఈటీల ఆధ్వర్యంలో కొనసాగిన 2కే రన్ ఉత్సాహంగా కొనసాగింది. టేక్మాల్ చౌరస్తా నుంచి టేక్మాల్ ఉన్నత పాఠశాల వరకు జరిగిన ఈ కార్యక్రమంలో విజేతలుగా నిలిచిన వారికి టీయూడబ్యూజే టేక్మాల్ ప్రెస్ క్లబ్ బహుమతులను అందజేసింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థులు నిత్యం మైదానంలో సమయం కేటాయించాలని క్రీడల వల్ల శారీరక దృఢత్వం పెంపొందుతుందని అన్నారు. జర్నలిస్టులు సమస్యలపై వార్తలు రాయడంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలను చేయడం అభినందనీయమన్నారు. టీయూడబ్యూజే టేక్మాల్ శాఖ జర్నలిస్టులు విద్యార్థులు పాఠశాలల శ్రేయస్సుకు చేయూత అందించడం సంతోషకరమైన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో టేక్మాల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బోయిని యాదయ్య జిల్లా సంయుక్త కార్యదర్శి ఆనంద్ కుమార్ సీనియర్ జర్నలిస్టు బాగయ్య వెంకటేష్, పీఈటీలు మధు నర్సింలు నాయకులు వీరప్ప రవి నర్సింలు తదితరులు పాల్గొన్నారు

## నిజాంపేట్ లోని పాఠశాలల్లో అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని భాజపా నాయకుల పర్యటన





**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి ఆగష్టు 29:** నిజాంపేట్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో భాజపా నాయకులు నిజాంపేట్ లోని ప్రాథమిక పాఠశాల జిల్లా పరిషత్ స్కూల్లో పర్యటించారు ఈ సందర్భంగా ఇరు పాఠశాలల ప్రధానోపాధ్యాయుల నుండి విద్యార్థుల నుండి వారు ఎదుర్కొంటున్న మౌలిక సదుపాయాలు ఇతర సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి దేశ సారథులు అని సమగ్ర సమ సమాజ నిర్మాణం జరగాలంటే ఉచిత పథకాలతో పాటుగా ఉన్నత ప్రమాణాలతో కూడిన ఉచిత విద్య వైద్యం చాలా ముఖ్యమైనవని వాటిని అందరికీ అందించడం ప్రభుత్వ బాధ్యత అని తెలియజేశారు అలాగే దాదాపు నాలుగున్నర లక్షల జనాభా కలిగిన నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఒక ప్రభుత్వ జూనియర్ లేదా డిగ్రీ కళాశాల లేకపోవడం చాలా దురదృష్టకరమని గతంలో వివిధ సందర్భాలలో స్థానిక ఎమ్మెల్యే వివేకానంద విద్యార్థులకు అవసరమైన క్రీడా ప్రాంగణం జూనియర్ డిగ్రీ కళాశాల మంజూరు చేస్తానని ఇచ్చిన హామీ ఇప్పటివరకు నెరవేర్చలేదని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని పాఠశాలలకు కావలసిన మౌలిక వసతుల కల్పన దోమల నివారణకు పాఠశాల పరిసర ప్రాంతాల్లో ఫాగింగ్ ఉపాధ్యాయులు ,విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇతర సమస్యల పైన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటుగా స్థానిక ఎమ్మెల్యే వివేకానంద దృష్టి సారించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు

ఈ సందర్భంగా ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి దాసి నాగరాజు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాలలను నిర్లక్ష్యం చేయకుండా అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో నిజాంపేట్ జనరల్ సెక్రెటరీ సచిన్ ఓబీసీ మోర్చా అధ్యక్షులు వెంకటేష్ ముదిరాజ్ ఓసి సెల్ కన్వీనర్ సురేష్, బిజెవైఎం ఉపాధ్యక్షుడు రఘు బిజెవైఎం నాయకులు సాయికుమార్ తో పాటుగా ఇతర నాయకులు పాల్గొన్నారు.

# పంచాయితీ' పెట్టని రేవంత్ రెడ్డి.. ఏం జరిగినా సరే ఆ తర్వాతనే నట!!!

**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాద్ ఆగష్టు 29:** రాష్ట్రంలో ఏడు నెలలుగా పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలన సాగుతోంది. ఇటీవలే ప్రభుత్వం కొత్త పంచాయతీలను కూడా ఏర్పాటు చేసింది. కానీ పంచాయతీ ఎన్నికల నిర్వహణపై మాత్రం ఎలాంటి నిర్ణయం తీసుకోవడం లేదు. ఇటీవలే ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల జాబితా సిద్ధం చేయాలని సూచించారు. దీంతో అధికారులు కేంద్ర ఎన్నికల సంఘం నుంచి ఓటరు జాబితా తెప్పించుకున్నారు. దాని ప్రకారం పంచాయతీల వారీగా ఓటరు జాబితా సిద్ధం చేసే పనిలో నిమగ్నమయ్యారు . మరోవైపు పంచాయతీ రిజర్వేషన్లు పాత వాటిలా కొనసాగించే ఆలోచనలో సీఎం ఉన్నారు. అయితే జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు సవరించాలని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని బీసీలు డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికల నిర్వహణపై స్పష్టత ఇవ్వడం లేదు. బీసీ గణన పూర్తి చేసిన తర్వాత ఎన్నికలు నిర్వహించాలంటే మరో ఆరు నెలల సమయం కావాలి. సెప్టెంబరు 1 నుంచి బీసీ గణన చేపడతామని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. ఇందుకు నిధులు కూడా కేటాయించామని తెలిపారు. ఈ నేపథ్యంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణపై సీఎం కీలక ప్రకటన చేశారు. దీంతో పల్లెల్లో మళ్లీ ఎన్నికల సందడి షురూ కానుంది.

**రిజర్వేషన్ల మార్పు..**

త్వరలో బీసీ కమిషన్ చైర్మన్, సభ్యులను నియమించాలని సీఎం రేవంత్‌రెడ్డి భావిస్తున్నారు. కమిషన్ నియమించిన తర్వాతనే బీసీ గణన కూడా ప్రారంభించే అవకాశం ఉంది. ఆ తర్వాత కేంద్ర ఎన్నికల సంఘం నుంచి వచ్చిన ఓటరు జాబితా ఆధారంగా పంచాయతీల వారీగా ఓటరు జాబితా ప్రకటించే అవకాశం ఉంది. ఆ తర్వాత పంచాయతీల రిజర్వేషన్లు సవరించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. బుధవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్ లో రిజర్వేషన్ల మార్పు అంశాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తావించారు.




రిజర్వేషన్లు మార్చిన తర్వాతనే ఎన్నికలు ఉంటాయని తెలిపారు. దీంతో బీసీ రిజర్వేషన్లు పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

**ఫిబ్రవరిలో ముగిసిన పదవీకాలం..**

ఈ ఏడాది ఫిబ్రవరిలో సర్పంచుల పదవీ కాలం ముగిసింది. అప్పటి నుంచి పంచాయతీల పాలనను ప్రత్యేకాధికారులకు అప్పగించింది ప్రభుత్వం. జూలై 4తో ఎంపీటీసీలు, జడ్పీటీసీల టర్మ్ ముగిసింది. మండల పరిషత్ ల బాధ్యతలను ఎంపీడీవో, పై ర్యాంక్ అధికారులకు, జిల్లా పరిషత్ ల బాధ్యతలను కలెక్టర్లు, అదనపు కలెక్టర్లకు అప్పగించింది ప్రభుత్వం. త్వరలో పంచాయతీ ఎన్నికలను నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించడంతో పల్లెల్లో ప్రత్యేక అధికారుల పాలనకు తెరపడనుంది. వచ్చే నెలలోనే పంచాయతీలకు కొత్త సర్పంచులు రానున్నారు.

**రేవంత్ వ్యూహం ఇదే..**

ఎంపీ ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ మరింత బలహీనపడటం, బీజేపీ 8 ఎంపీ సీట్లు గెలిచినా గ్రామస్థాయిలో ఆ పార్టీకి క్షేత్రస్థాయిలో బలం లేదు. ఈ అంశాలు తమకు కలిసి వస్తాయని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. తాజాగా రుణమాఫీ చేసిన నేపథ్యంలో పల్లెలో కాంగ్రెస్ పార్టీకి అనుకూలం వాతావరణం ఉందని భావిస్తున్నారు. దీంతో స్థానిక ఎన్నికలకు వెళ్లేందుకు ఇదే సరైన సమయమని సీఎం రేవంత్‌రెడ్డి భావిస్తున్నారు. అన్నీ అనుకున్నట్లు జరిగితే సెప్టెంబర్ లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది.

# ప్రపంచాన్ని వణికిస్తున్న ఎంపాక్స్!

ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో ఎంపాక్స్ కేసులు పెరుగుతున్నాయి. దీంతో ఆరోగ్య నిపుణులు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నది. మధ్య, పశ్చిమ ఆఫ్రికా దేశాల్లో జూనోటిక్ వైరల్ కేసులు భారీగా పెరుగుతున్నాయి. ప్రస్తుతం కాంగో దేశంలో ఎంపాక్స్ కేసులు ఎక్కువగా కనిపిస్తున్నాయి. వైరస్ సోకిన వారి సంఖ్య ఇటీవల భారీగా పెరిగింది. కాంగో ఆరోగ్యశాఖ మంత్రి రోజర్ కంబా ప్రకటన ప్రకారం.. ఇప్పటి వరకు 18వేల మందికిపైగా కేసులు రికార్డయ్యాయి. ఇందులో కనీసం 610 మంది ప్రాణాలు కోల్పోయినట్లు ప్రకటించారు. విస్తరిస్తున్న వైరస్ మధ్య ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎంపాక్స్ ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించింది. వైరస్ ప్రధానంగా లైంగిక సంబంధాలు, వైరస్ సోకిన వ్యక్తులకు దగ్గరగా ఉండడం, రోగులు వాడిన దుస్తులు వాడడం వల్ల వైరస్ సోకుతుందని నిపుణులు సూచించారు.

కాంగోతో సహా అనేక దేశాల్లో కొత్త ఎంపాక్స్ స్ట్రెయిన్‌పై అధ్యయనం చేస్తున్న శాస్త్రవేత్తలు వైరస్ ఊహించినదానికంటే చాలా వేగంగా వ్యాప్తి చెందుతుందని, రూపంలోనూ మార్పులు కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. అయితే, వైరస్‌ను సరిగ్గా ట్రాక్ చేసేందుకు అనువైన సౌకర్యాలు లేకపోవడం,



వైరస్ తీవ్రత, వ్యాప్తి చెందుతున్న మార్గాలు వంటి ఎన్నో తిలయని విషయాలు ఉన్నాయని.. వీటన్నింటిపై మరోసారం అధ్యయనం నిర్వహించాల్సిన అవసరం ఉందని శాస్త్రవేత్తలు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎంపాక్స్ విజృంభణ నేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ రెండోసారి హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించింది. ఆ తర్వాత ఎంపాక్స్ కొత్త స్ట్రెయిన్, క్లాడ్ ఐబీ గుర్తించారు. ఇదే కేసుల పెరుగుదలకు దారితీసి ఉండవచ్చని అనుమానిస్తున్నారు.

నైజీరియాలోని డెల్టా యూనివర్సిటీ హాస్పిటల్‌లో ఇన్ఫెక్షియస్ డిసీజ్ స్పెషలిస్ట్, ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎంపాక్స్ ఎమర్జెన్సీ కమిటీ చైర్మన్ డాక్టర్ డిమి ఒగోయినా మాట్లాడుతూ ఆఫ్రికాలో ఎంపాక్స్‌పై ఆందోళన వ్యక్తం చేశారు. వైరస్ వ్యాప్తి పెరుగుతోందన్న ఆయన.. వైరస్‌ను పూర్తిగా అర్థం చేసుకోలేదన్నారు. వైరస్ పరివర్తన, కొత్త స్ట్రెయిన్‌లపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మరో వైపు అమెరికా, స్వీడన్, థాయ్‌లాండ్‌లో అనేక కేసులు పెరుగుతున్నాయి. పెరుగుతున్న ఎంపాక్స్ ముప్పు నేపథ్యంలో భారత్ అప్రమత్తమైంది. వైరస్‌ను ఎదుర్కొనేందుకు చర్యలు చేపట్టింది. అనుమానిత కేసులను గుర్తిస్తే చికిత్స అందించేందుకు ప్రత్యేకంగా ఆసుపత్రుల్లో ఏర్పాటు చేసింది. ఎంపాక్స్ కేసులను గుర్తించేందుకు, సరైన చికిత్స అందించేందుకు ఆరోగ్య నిపుణులకు కేంద్రం శిక్షణ కార్యక్రమాలను సైతం ప్రారంభించింది. అయితే, భారత్‌లో ఇప్పటి వరకు కేసులు నమోదుకాకపోవడం ఊరటనిచ్చే విషయం

# మార్షల్ ఆర్ట్స్‌లో ప్రత్యర్థిని ఓడించిన రాహుల్ గాంధీ

లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా సరికొత్త లుక్‌లో కనిపించారు. ఈ క్రమంలో వెలుగులోకి వచ్చిన వీడియోలో రాహుల్ గాంధీ మార్షల్ ఆర్ట్స్ ట్రిక్స్ నేర్చుకుంటున్నట్లు కనిపించారు. అందుకు సంబంధించిన వీడియోను తన అధికారిక ఖాతాలో పోస్ట్ చేశారు. దీంతో ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వీడియోలో రాహుల్ గాంధీ మార్షల్ ఆర్ట్స్ జియు-జిట్సు టెక్నిక్‌ని ఉపయోగించి ప్రత్యర్థి ఆటగాళ్లను ఓడించడం కనిపించింది. రాహుల్ గాంధీ ఈ ప్రత్యేక వీడియో ద్వారా జాతీయ క్రీడా దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు.

**గతంలో ఓడిన రాహుల్**

2014, 2019 లోక్‌సభ ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత రాహుల్ గాంధీ తన పంథాను మార్చుకుని ప్రజా సమస్యల గురించి ప్రస్తావిస్తూ భారత్ జోడో యాత్రను నిర్వహించారు. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు, ఆ తర్వాత మణిపూర్ నుంచి గుజరాత్ వరకు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు కొంత



ప్రయోజనం చేకూర్చిందని చెప్పవచ్చు. ఈ క్రమంలోనే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ సంఖ్య 99కి పెరిగింది. జోడో యాత్రలో భాగంగా రాహుల్ గాంధీ దేశంలోని వివిధ సమాజిక వర్గాల ప్రజలను కలుసుకున్నారు. ఆ క్రమంలో పలు రకాల వీడియోలను విడుదల చేశారు.

**కారణమిదే..**

అయితే తాజాగా విడుదల చేసిన వీడియో కూడా భారత్ జోడో న్యాయ్ యాత్ర కాలం నాటిదని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. రాహుల్ పర్యటనలో భాగంగా సాయంత్రం శిబిరంలో మార్షల్ ఆర్ట్ జియు-జిట్సు సాధన చేశారు. యువతలో హింసకు బదులు సౌమ్యత విలువను పెంపొందించడమేనని రాహుల్ గాంధీ అన్నారు. ఈ రోజు హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా జరుపుకుం టున్నాం.

**మార్షల్ ఆర్ట్ క్రీడ**

ఇప్పుడు జియు-జిట్సు అనేది బ్రెజిల్ మార్షల్ ఆర్ట్. దీనిలో ప్రత్యర్థిని పట్టుకోవడం ద్వారా నియంత్రించాలి. దీనిని అని కూడా అంటారు. కరాటే, బాక్సింగ్ లాగా ఇందులో ప్రత్యర్థికి దెబ్బ తగలదు. రాహుల్ గాంధీ కూడా జియు-జిట్సులో బ్లాక్ బెల్ట్ హోల్డర్. గతంలో రాహుల్ గాంధీ సముద్రంలో ఈదుతూ ప్రదర్శించారు. ఈ వీడియో చూసిన పలువురు అనేక విధాలుగా కామెంట్లు చేస్తున్నారు. ఈ క్రేజీ వీడియో ఎలా ఉందో మీరు కూడా ఓ లుక్కేయండి మరి.

## డాక్టర్లను బెదిరించలేదు.. క్లారిటీ ఇచ్చిన మమతా బెనర్జీ

**కోల్‌కతా:** బెంగాల్ సీఎం మమతా బెనర్జీ నిరసన చేపడుతున్న డాక్టర్లను బెదిరించినట్లు బీజేపీ ఆరోపణలు చేసిన నేపథ్యంలో స్పందించారు. తన పట్ల విష ప్రచారం జరుగుతున్నట్లు దీదీ పేర్కొన్నారు. తానేమీ డాక్టర్లను బెదిరించలేదన్నారు. బుధవారం తన ప్రసంగం లో డాక్టర్ల అంశాన్ని ప్రస్తావించలేదన్నారు. మెడికో విద్యార్థులు కానీ, వాళ్ల ఉద్యమం గురించి తానేమీ మాట్లాడలేదన్నారు. డాక్టర్లు చేపడుతున్న ఆందోళనకు సపోర్టు ఇస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. వాళ్లు పోరాటం సత్యమైందన్నారు. ఎన్నడూ వాళ్లను బెదిరించలేదన్నారు. డాక్టర్లను బెదిరించినట్లు తనపై కొందరు ఆరోపణలు చేస్తున్నారని, ఆ ఆరోపణలు అవాస్తవం అని దీదీ తెలిపారు. తన సోషల్ మీడియా అకౌంట్ ఎక్స్‌లో ఆమె ఈ విషయాన్ని చెప్పారు.

## చనిపోయిన తర్వాత మూడు కాల్స్..

కోల్‌కతాలోని ఆర్ జీ కర్ వైద్య కళాశాలలోని జూనియర్ డాక్టర్ మృతి కేసులో మిస్టరీ వీడటం లేదు. సీబీఐ దర్యాప్తు చేస్తున్నా అసలు విషయం బయటకు రావడం లేదు. ఇప్పటికే ఈ కేసును సుప్రీంకోర్టు సుమోటగా స్వీకరించి విచారణ ప్రారంభించింది. అభయ చనిపోవడానికి ముందు రోజు రాత్రి తన తల్లికి ఫోన్ చేసి మాట్లాడింది. ఆ సమయంలో ఇదే చివరి కాల్ అవుతుందని ఎవరూ ఊహించలేదు. దీంతో ఎప్పటిలాగే తన కుమార్తెతో మాట్లాడి పెట్టేసింది. ఆ తరువాత రోజు అంటే ఆగష్టు9వ తేదీ ఉదయం అరగంట వ్యవధిలో ఆసుపత్రి నుంచి వచ్చిన మూడు ఫోన్ కాల్స్ ఆ కుటుంబంలో విషాదాన్ని నింపింది. వారి ఆనందాన్ని చిన్నాభిన్నం చేసింది. ఇంతకీ ఆ మూడు కాల్స్ ఎవరు చేశారు. ఏమి మాట్లాడారనే సమాచారం బయటకు వచ్చింది.

## రుణమాఫీ కానీ రైతుల వివరాలు గ్రామాల వారిగా సేకరణ షెడ్యూల్

రైతులు సద్వినియోగం చేసుకోవాలి ఏఈఓ నవనీత

**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి ఆగష్టు 29:** రుణ మాఫీ కానీ రైతుల వివరాలను గ్రామాల వారిగా సర్వే నిర్వహించడం జరుగుతుందని గ్రామాలలో రైతులు అందుబాటులో ఉండి కుటుంబ నిర్ధారణ చేసుకోవాలని గట్టు సింగారం ఏఈఓ నవనీత తెలిపారు. ఈనెల 29 నుండి సెప్టెంబర్ 17 వరకు గ్రామాల వారీగా సర్వే నిర్వహిస్తామని తెలిపారు. అడ్డ గూడూరు ఆగస్టు 29 30 న మంగమ్మ గూడెం 31 న బొడ్డు గూడెం 31న లక్ష్మీదేవి కాలువ ధర్మారం 2న గట్టు సింగారం మానయికుంట 3 న కొండంపేట అజింపేట 4న గోవింద పురం 5 న,రేపాక 6న,కంచన పల్లి 7 న,వెల్దేవి 9న,చౌళ్ల రామారం 10 న,చిన్న పాడిశాల 11న జానకి పురం 12న, చిర్రగూడూరు 13 న కోటమర్తి 17 వ తేదీన వ్యవసాయ శాఖ ద్వారా రైతుల కుటుంబ నిర్ధారణ చేయడం జరుగుతుందని తెలిపారు ఈ అవకాశాన్ని రైతుల సద్వినియోగం చేసుకోవాలని గట్టు సింగారం ఏఈఓ నవనీత తెలిపారు

## ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి యువకుడు మృతి

**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి ఆగష్టు 29:** ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి యువకుడు మృతి చెందిన ఘటన యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూరు మండల పరిధిలోని లక్ష్మీదేవి కాల్వ గ్రామంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు అడ్డ గూడూరు ఎస్సై డి నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. పత్రపాటి వెంకటేష్ తండ్రి సైదులు 27 సంవత్సరాలు లక్ష్మీదేవి కాల్వ గ్రామంలో గురువారం ఉదయం 11 గంటలకు వ్యవసాయం పనుల కోసం మోటార్ కంట్రోల్ ను అమర్చేందుకు పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు బోరుబావిలో



పడిపోగా కుటుంబ సభ్యులు పక్కనే ఉన్న చిగుళ్ల గంగరాజు అతడిని రక్షించేందుకు ప్రయత్నించగా కుమారుడు వెంకటేష్ మృతి చెందాడని తెలిపారు అడ్డ గూడూరు ఎస్సై డి నాగరాజు కేసు నమోదు చేసి మృతి పై ఎలాంటి అనుమానులేదని తెలిపారు

## మెట్ పల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు సన్మానం



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి ఆగస్టు 29:** జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని జాతీయ క్రీడాకారులు గజెల్లి హర్షిని దేవి శ్రీ ప్రసన్న లక్ష్మీ నర్సు కోచ్ ఆల్ రౌండర్ గంగాధర్ లను శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఇల్లెందుల శ్రీనివాస్ సెక్రెటరీ గూండా రాకేష్ క్యాషియర్ నాంపల్లి వేణు గోపాల్ జెడ్ సి గడ్డం శంకర్ రెడ్డి, చర్లపల్లి రాజేశ్వర్ గౌడ్ వంగపల్లి రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబరు 1వ తేదీన మెట్ పల్లి సామాజిక సమరసత వేదిక సమ్మేళనం




**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి ఆగస్టు 29:** తెలంగాణ వారి ఆధ్వర్యంలో
వచ్చేనెల ఒకటో తారీకు జరిగే సమరసత సమ్మేళనం మెట్ పల్లి వి ఆర్ ఎం గార్డెన్ లో జరిగే కార్యక్రమం కోసం ఆవరణలో పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఉత్సవ సమితి కన్వీనర్ బెజ్జారపు మురళి గారు మాట్లాడుతూ సామాన్య కుటుంబంలో జన్మించి సాహసకృత్యాలు చేసి మహారాణి గా ప్రజల వద్దకు పాలనతో రాజ్యం చేసిన విలక్షణమైన ప్రతిభ వంతురాలు లోకమాత అహల్య బాయ్ హెూల్కార్ గారు జన్మించి 300. సంవత్సరాలు సందర్భంగా త్రి శశాబ్ది ఉత్సవాలు దేశమంతా జరిపి నిజాలు వెలికితీసి ఆమె చేసిన న్యాయ సైన్య సంస్కృతిగా ధార్మిక రాజ్య నిర్వహణ సామర్థ్యాన్ని ప్రజలకు తెలియజేయడానికి మెట్ పల్లిలో నిర్వహించడం జరుగుతుందని అలాగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు రాష్ట్ర మహిళా కన్వీనర్ సామాజిక సమరసత వేదిక కార్యంలో రుక్మిణి విశిష్ట అతిథిగా రాష్ట్ర కన్వీనర్ సామాజిక సమరసత వేదిక అప్పల ప్రసాద్ హాజరవుతారని ఈ కార్యక్రమానికి కుల మత వర్గ భేదం లేకుండా అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బెజ్జారపు మురళి పొహర్ తుకారాం గుంటుక గంగాధర్ కొల్లెపు శ్రీనివాస్ న్యాయవాది ఒగులపు శేఖర్ తదితరులు పాల్గొన్నారు

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com